**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.08-04-2017.**

**<u>మహిళలద్వారా మోసం చేస్తూ దోపిడి చేస్తున్న ఎనిమిది నిందితులు అరెస్టు</u>**

**<u>సుమారు 1.5 లక్షల రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు, ఒక మారూతి కారు మరియు 87 వేల నగదు స్వాధీనం</u>**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.08.04.2017న సి.సి.యస్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు రెండు బృందాలుగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను కొండపల్లి ఏరియాలోని వేరు వేరు ఇళ్ళలో అదుపులోనికి తీసుకుని విచారించగా, వీరిలోని ఆడవాళ్ళు ఇర్ల భవాని మరియు గర్నిపూడి లక్ష్మీ తిరుపతమ్మలు ఇద్దరు వేరువేరుగా వివిధ ప్రాంతాలలో కొత్త వ్యకులను పరిచయం చేసుకుని వారికి ఫోన్ నెంబర్ ఇచ్చి వారితో ఫోన్‌లో చనువుగా మాట్లాడుతూ వారిని మాయమాటలతో వారి ఇంటికి పిలిపించుకుని వారిని బెదిరించి వారివద్దవున్న నగదు బంగారు వస్తువులు దౌర్జన్యంగా, బలవంతంగా లాక్కొవడం మరియు ఖాళీ ప్రాంసరీనోట్లపై సంతకాలు చేయించుకోవడం వంటివి చేస్తునట్లు విచారణలో నిర్ధారించుకుని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.87,000/- నగదును, బంగారు ఉంగరాలు-5, (ఇబ్రహింపట్నం, ఒక ఫైనాన్స్ కంపెనీ నందు ఒక ఉంగరం, ఒక చైన్ తాకాటు పెట్టినారు వీటితోసహా మొత్తం సుమారు 52 గ్రాములు బంగారం, కొన్ని ఖాళీప్రామీసరీ నోట్లను మరియు మారుతీ ఆల్టో కారు-1, స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నిందితులు కొండపల్లిగ్రామం, ఇబ్రహింపట్నం ఫెర్రీ ప్రాంతానికి చెందిన వారు వీరు రెండు గ్రూపులుగా ఏర్పడి 13 నేరాలు చేసినట్లు వీరిలో

1) ఇర్ల భవాని అలియాస్ కళ్యాణి, (28), 2) చందా చంటి (35), 3) చెన్నూరు అంకమరావు (34), 4) అల్లి దుర్గా రావు (40) వీరు నలుగురు కలిసి ఒక బృందంగా ఏర్పడి గుంటుపల్లికి చెందిన ఒక వ్యక్తిని రాయనపాడు సమీపంలో భవాని అతనితో పరిచయం ఏర్పర్చుకుని అతనికి తన నెంబరును ఇచ్చి వీలైనప్పుడు తన ఇంటికి రావల్సిందిగా కోరింది. ఈ క్రమంలో సదరు వ్యక్తి ఒక రోజు ఆ నెంబరుకు ఫోన్ చేసి తాను వస్తునట్లు తెలపడంతో వెంటనే వారు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం బృందంలోని మిగిలిన వారికి తెలియజేసి వారిని మందుగానే ఇంటి సమీపంలో ఉంటారు. సదరు వ్యక్తి రాగానే కొద్దిసేపు మాట్లాతూ ఉండే సమయంలో వీరు లోనికి వచ్చి సదరు వ్యక్తిని బెదిరించి అతని వద్ద నుండి నగదును, బంగారపు వస్తువులను లాక్కొన్నారు.

ఈ విధంగా వీరు విజయవాడ బస్టాండ్‌లో పరిచయం ఏర్పరుచుకున్న గిద్దలూరుకు చెందిన వ్యక్తిని, గొల్లపూడికి చెందిన వ్యక్తిని, మున్ని అనే మహిళ ద్వారా మంగళగిరికి చెందిన ఒక వ్యక్తికి ఫోన్ చేసి ఇంటికి రప్పించుకుని మరియు కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో ఒక వ్యక్తిని పరిచయం చేసుకుని వారిని పైన తెలిపిన ఇంటికి రప్పించుకుని, వచ్చిన తరువాత వారిని మిగిలిన వ్యక్తుల ద్వారా బెదిరించి వారి వద్దనుండి విలువైన వస్తువులను మరియు నగదును లాక్కోవడం జరిగింది.

**(మిగతా.... 2వ పేజిలో...)**

మరియు వేరోక బృందం అయిన 1) కొరదల లక్ష్మీ తిరుపతమ్మ అలియాస్ గర్నిపూడి లక్ష్మి (28), 2) ఆరేగంటి ప్రేమ్ కుమార్ అలియాస్ నాని (30), 3) బొజ్జ చిన్ని (48), 4) కూచిపూడి రమేష్ వీరు నలుగురు కలిసి పైన తెలిపిన విధంగానే లక్ష్మీ తిరుపతమ్మ వివిధ ప్రదేశాలలో వ్యక్తులను పరిచయం చేసుకుని వారిని తన ఇంటికి పిలిపించుకుని వారిని మిగిలిన వారి సహాయంతో వారిపై దౌర్జన్యం చేయించి, బలవంతంగా వారివద్దవున్న నగదు బంగారు వస్తువులు తీసుకొని మరియు ఖాళీ ప్రాంసరీనోట్లపై సంతకాలు చేయించుకుని సదరు వ్యక్తులను దోచుకుంటారు. అప్పుడప్పుడు ఈర్ల భవానీ కూడా ఈ గ్రూపుతో పాటు నేరాలు చేస్తుంది.

ఈ విధంగా వీరు కొండపల్లికి చెందిన నలుగురు వ్యక్తులను, విజయవాడ రైల్వే స్టేషన్‌లో పరిచయం అయిన ఒక వ్యక్తిని , మైలవరం బస్సులో పరిచయం అయిన ఒక వ్యక్తిని, గుంటూరు బస్టాండ్‌లో పరిచయమైన వ్యక్తిని మరియు బీసెంటు రోడులో పరిచయం అయిన వ్యక్తులను పరిచయము చేసుకొని ఫోన్ నెంబరు ఇచ్చి వారితో చనువుగా మాట్లాడుతూ వారిని వారి ఇళ్ళ వద్దకు రప్పించుకుని వచ్చిన వ్యక్తులతో ఇంట్లోకి తీసుకుని వెళ్ళి వారితో చనువుగా ఉన్నట్లు వ్యవహరిస్తున్న క్రమంలో ఆ బృందంలోని వ్యక్తులు లోనికి ప్రవేసించి వారిని బెదిరించి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులను, నగదును లాక్కొంటారు.

రెండు బృందాలైన ఎనిమిది మందిని ఈ రోజు అనగా ది.08.04.2017న ఇబ్రహింపట్నం పోలీసువారి సహకారంతో, సి.సి.యస్ పోలీసులు కొండపల్లి సమీపంలోని వేరు వేరు ప్రదేశాలలో అదుపులోనికి తీసుకుని విచారించి వీరి వద్ద నుండి రూ.87,000 నగదును, సుమారు లక్షా యాభైవేలు విలువైన బంగారు ఆభరణాలను ( ఆరు ఉంగరాలు మరియు ఒక చైను), ఖాళీ ప్రామిసరీ నోట్లను మరియు ఒక మారుతీ కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది. ఈ నేరాలలో పాల్గొన్న మరోక మహిళ పరారిలో ఉన్నది.

పైన తెలిపిన విధంగా పై వారి చేతిలో మోసపోయిన వారు ఇబ్రహింపట్నం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయవలసిందిగా కోరుచున్నాము. మీ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

---xx---